క్లుప్తంగా

శివయ్యకు సూర్య కిరణాభిషేకం


శివయ్యను తాకిన సూర్యకిరణాలు

కందుకూరు అర్బన్: కందుకూరు స్కందపురి సోమేశ్వర దేవాలయంలో వేంచేసి ఉన్న శివయ్యను సూర్య కిరణాలు తాకాయి. శ్రీ శోభకృత నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం కృష్ణపక్షం సప్తమి అమృత గడియాల్లో బుధవారం ఉదయం శివయ్యను సూర్య కిరణాలు తాకాయి. ఈ దృశ్యాన్ని చూసిన భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎస్సైగా హనీఫ్ బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరించిన హనీఫ్

కందుకూరు: పట్టణ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా మహ్మద్ హనీఫ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఎస్సైగా పనిచేసిన కిశోర్‌బాబు బదిలీపై ప్రకాశం జిల్లాకు వెళ్లారు. ఆయన స్థానంలో పొట్టిశ్రీరాములు నెల్లూరు ఒన్‌టౌన్ ఎస్సైగా పనిచేస్తున్న హనీఫ్‌ని కందుకూరు పట్టణ ఎస్సైగా నియమించారు. ఈ మేరకు బుధవారం స్థానిక స్థానిక పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సచివాలయ మహిళా పోలీసులు ఎస్సైని కలిసి అభినందనలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్ తాటిపర్తి వనజ

సింగరాయకొండ: స్థానిక పోలీస్‌స్టేషన్ సెంటర్లో బుధవారం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ తాటిపర్తి వనజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. వడ్డేల కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, గాదంశెట్టి గుప్తా, సవళం కోటేశ్వరరావు, రాయి పేర్రాజు, షేక్ మస్తాన్, జాన్‌కిషోర్, షేక్ నౌషాద్, చొప్పర వెంకన్న పాల్గొన్నారు.

నిలిచిన పొగాకు వేలం

కందుకూరు: నిరంతరాయంగా సాగుతున్న పొగాకు వేలానికి బుధవారం బ్రేక్ పడింది. కందుకూరు-1, కందుకూరు-2 వేలం కేంద్రాల పరిధిలో ఇప్పటి వరకు జరిగిన వేలం వల్ల గోడౌన్‌లు బేళ్లతో నిండుకుపోవడంతో బుధవారం అధికారులు వేలానికి విరామం ప్రకటించారు. గోడౌన్‌లు ఖాళీ అయిన తరువాత తిరిగి వేలం ప్రారంభించనున్నారు. అలాగే పొగాకు ముక్క, చూరను బయట మార్కెట్‌లో అమ్ముకోవద్దని వేలం కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రైతులకు సూచించారు. వేలం కేంద్రంలో మంచి ధరలు వస్తాయని బయట మార్కెట్‌లో దళారులను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు.

82 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా బుధవారం వాలిచర్లలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 82 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. వేసవిలో వడదెబ్బ సోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు. డాక్టర్ ప్రతాపురెడ్డి, వైద్య సిబ్బంది, 104 వాహన వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నీటి సమస్యపై తక్షణం స్పందించండి

కనిగిరి రూరల్: పట్టణంలోని నీటి సమస్యపై వచ్చిన ఫిర్యాదులపై, వినతులపై సచివాలయ, ఇంజినీరింగ్ శాఖ అధికారులు తక్షణం స్పందించాలని కమిషనర్ డీవీఎస్ నారాయణరావు అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు బుధవారం పర్యటించారు. కౌన్సిలర్ వేల్పుల వెంకటేశ్వర్లు వినతి మేరకు 2వ వార్డులో గార్లపేట రోడ్డులోని పైప్ లైన్ ఏర్పాటు, శివనగర్ కాలనీలోని బోరు మరమ్మతులు, కుళాయి కనెక్షన్‌ల ఏర్పాటుపై తక్షణ చర్యలకు ఏఈని ఆదేశించారు. అలాగే డంపింగ్ యార్డ్ ప్రహరీ నిర్మాణ పనులు, ఎఫ్. ఎస్. టీపీ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. అనుమతి లేని నిర్మాణాలపై చర్యలకు టీపీఓను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈ కోటేశ్వరరావు, టీపీఓ వివేకానంద, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, వార్డు సచివాలయ సెక్రటరీలు, ఎమ్యునిటీ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కి ఘన నివాళి

కందుకూరు అర్బన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి ఆర్‌ఎంపీ డాక్టర్ల యూనియన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఆర్‌ఎంపీ డాక్టర్ల యూనియన్ ప్రెసిడెంట్ సూరపోగు సహజానందం, సంధ్యారాణి, గాండ్ల హరిప్రసాద్, ముప్పవరపు కిషోర్, చనమాల కోటేశ్వరరావు, తలారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు

హనుమంతునిపాడు: ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలను చూసి జనం జగనన్నే మా భవిష్యత్ అంటున్నారని వైఎస్సార్ సీపీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గృహ సారథుల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య అన్నారు. జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా వీరరాంపురం, లింగుంగుంట్ల చిన్నదాసళ్లపల్లి, రామాయిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. సీఎం జగనన్న పాలనలో సంతోషంగా ఉన్నామని చెప్పడంతో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను ఇంటి గోడలకు అంటించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి వివరించారు. యూత్ అధ్యక్షుడు దాసరిపల్లి గ్రామ సర్పంచ్ భవనం క్రిష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసుదన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు గాండ్ల పర్తి ఆదినారాయణ, వైఎస్ ఎంపీపీ కొదమల బెంజి, ఇతర నేతలు పాల్గొన్నారు.

పామూరు: జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. తూర్పు కోడిగుడ్లపాడు, అయ్యన్నకోట, అయ్యవారిపల్లె, చిలంకూరు, వీరభద్రాపురం గ్రామాల్లో వారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పథకాల తీరు తెన్నులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు షేక్ నాయబ్‌రసూల్, సచివాలయ మండల కన్వీనర్ షేక్.ఖాదర్‌బాషా, సర్పంచ్ దారపనేని కొండబాబు, మలినేని శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కల్లూరి రామిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చెనికల శ్రీనివాసులు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, బద్దిపూడి మార్కు, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరాం శ్రీను, షేక్.నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.


కనిగిరి రూరల్: పట్టణంలో పథకాలను వివరిస్తున్న కౌన్సిలర్లు, కన్వీనర్లు


పొన్నలూరులో ప్రజాభిప్రాయం తెలుసుకుంటున్న నాయకులు


పెదయిర్లపాడులో జగనన్నే మా భవిష్యత్‌లో పాల్గొన్న నేతలు

పీసీపల్లి: మండలంలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతుంది. జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గోపవరపు బొర్రారెడ్డి, ఎంపీపీ జనన్య పాల్గొన్నారు. అదే విధంగా పెదయిర్లపాడులో పెద్దిరెడ్డి ఓంకారం రెడ్డి, శివరాం నాగార్జున, గుంటుపల్లిలో డబ్బుగట్టు మహేష్ నాగ్, నరాల తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను అందించారు. సచివాలయాల కన్వీనర్ దత్తాత్రేయ, సర్పంచ్ మాలకొండయ్య, గృహ సారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలో నేతలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పథకాల గురించి ఆరా తీశారు. మాలకొండలో గ్రామ సర్పంచ్ డేగ బుజ్జి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శివయ్య, రోశయ్య, మద్దులూరి కొండల్‌రావు మాజీ సర్పంచ్ పెగడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కందుకూరు అర్బన్: మున్సిపాలిటీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతోంది. గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం ముద్రించిన స్టిక్కర్లను ఇళ్లకు అతికించి, ప్రభుత్వ పథకాలు అందని వారుంటే తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు గణేషం గంగిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలుగమనించాలని కోరారు. నవరత్నాల ద్వారా అర్హులైన పేదలందరికీ అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమాల్లో చనమాల శ్రీధర్, నగళ్ల నారయ్య, మస్తాన్, దీక్షితులు, అల్లాభక్షు, దాసరి మాల్యాద్రి, పిడికిటి శంకర్, దండే రాజేష్, కరేటి సుబ్బారావు, తల్లపనేని బ్రహ్మయ్య పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ లబ్ధి చేకూరిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం బుధవారం కనిగిరిలో ఎంతో ఉత్సాహంగా జరిగింది. మండలంలోని తాళ్లూరులో మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే రహీం, గురుబ్రహ్మారెడ్డి, స్థానిక నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు. పట్టణంలోని 19వ వార్డులో సచివాయల కన్వీనర్ ఎస్‌కే ఖాజా మొహిద్దీన్, ప్యారీజాన్, ఖాజా, సోషల్ మీడియా కో కన్వీనర్ మన్సూర్‌లు, 7వ వార్డులో కౌన్సిలర్ తమ్మినేని సుజాత, కన్వీనర్లు దశరధరెడ్డి, చల్లా మల్లేశ్వరి, బసవయ్య, యాళ్ల కృష్ణారెడ్డిలు, 4వ వార్డులో కౌన్సిలర్లు నక్కా ఉమా రామకృష్ణా, రామనబోయిన ప్రశాంతి శ్రీను, కన్వీనర్లు ఎమ్మెస్ శ్రీనివాసులు, యోగిరెడ్డి, పాపాసాని కృష్ణారెడ్డి, నల్లబాల రత్తమ్మ, మేకల మధు లు ఇంటింటికీ తిరిగి సంక్షేమ లబ్ధిని ప్రజలకు వివరించారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

పొన్నలూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివద్ధి చెందుతుందని జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. పొన్నలూరు, సింగరబొట్లపాలెం గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించి గృహ సారథులకు కిట్లు పంపిణీ చేశారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, గడ్డం మాల్యాద్రి, మెండా శ్రీరాములు, గృహసారథులు పాల్గొన్నారు.

సింగరాయకొండ: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు నిర్వహించారు. బింగినపల్లిలో వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల అమలుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఇంటి గోడలపై స్టిక్కర్లు అంటించారు.


మాలకొండలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న నేతలు


కందుకూరు నల్లమల్లివారి తోటలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో నేతలు


బింగినపల్లిలో ఇంటింటి ప్రచారంలో వైస్ ఎంపీపీ రవికుమార్‌రెడ్డి తదితరులు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


లింగసముద్రం: లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

● ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

లింగసముద్రం: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. లింగసముద్రం-2 సచివాలయం పరిధిలోని బలిజపాలెం, రామక్రిష్ణాపురం, జంగంరెడ్డిపాలెం గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. బలిజపాలెంలో ఇళ్ల ముందు రోడ్డులేక వర్షాలు కురిసినప్పుడు మోకాలిలోతు నీరు నిల్వ ఉంటుందని, విద్యుత్ లైన్ లేకపోవడంతో ఇక్కట్లు పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. విద్యుత్‌లైన్లు లేని వీధులకు కొత్త స్తంభాలు వేసి విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని ఏఈ ఫిరోజ్‌ను ఆదేశించారు. గ్రామస్తులు అడిగిన రోడ్డుకు పంచాయతీ నిధులతో డస్ట్ తోలాలని సర్పంచ్ పులి పెదరాఘవులకు సూచించారు. రామక్రిష్ణాపురంలో 33 కేవీ విద్యుత్ లైన్ గ్రామంలో ఇళ్ల మీద ఉందని, ఈ లైన్‌ను తొలగించేలా చూడాలని ఎమ్మెల్యేకి చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిని సందర్శిస్తున్నామని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతరం లింగసముద్రం-1 సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామస్తులు సూచించిన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల అమ్మ ఒడి, రైతుభరోసా కొందరికీ రెండో విడతలు వచ్చి మరో విడత రాలేదని చెప్పారని, వీటిన్నింటినీ సరిచేసి వారందరికీ పథకాలు వచ్చేట్లు చూడాలని చూడాలని ఆదేశించారు. వలంటీర్లు పనితీరును మెరుగుపరుచుకోవాలని, సక్రమంగా పని చేయని వలంటీర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శేషుబాబుకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుధాకరరావు, ఏపీఎం సింహాద్రిరావు, జెడ్పీటీసీ డాక్టర్ చెన్ను నళినీపద్మ, ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య, కన్వీనర్ పి.తిరపతిరెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ వి.క్రిష్ణారెడ్డి, సర్పంచ్‌లు వంటేల శ్రీను, డబ్బుగొట్టు మల్లికార్జున, పేలపల్లి మహేష్, మాజీ సర్పంచ్‌లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

అన్యపదార్థాలు లేని బేళ్లకే అధిక ధర

టంగుటూరు: పొగాకు గ్రేడింగ్ సమయంలో అన్యపదార్థాలు లేకుండా చూడాలని, అలాంటి బేళ్లకే అధిక ధర పొందవచ్చని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రంలో బుధవారం రైతులకు సలహాలు, సూచనలిచ్చారు. గొర్లమిట్ట మల్లవరప్పాడు, మట్టిపాడు, శివపురం గ్రామాల రైతులు 951 బేళ్లను వేలానికి తీసుకురాగా వాటిలో 862 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర కేజీ రూ.200, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.187.99 పలికింది. వేలంలో మొత్తం 15 మంది వ్యాపారులు పాల్గొన్నారు.


టంగుటూరులో వేలంలో పాల్గొన్న వ్యాపారులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

కందుకూరు: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు బుధవారం ఆయన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. కందుకూరు మండలం దొండపాడు గ్రామానికి చెందిన కోటయ్య, జరుగుమల్లి మండలం తూమాడుకు చెందిన కసపర్తి హైమావతి అనే మహిళ అనారోగ్యంతో చికిత్స పొందారు. ఈ క్రమంలో ఆర్థిక సాయం కోసం ఎమ్మెల్సీ మాధవరావు సిఫార్సులతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేస్తున్నారు. ఈ మేరకు ఒక్కొక్కరికి రూ. 1.20 లక్షల చొప్పున ఆర్థిక సాయం మంజూరైంది. మంజూరైన చెక్కులను బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా అందజేశారు.


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ తూమాటి

ఇఫ్తార్ విందులో చైర్మన్, కౌన్సిలర్లు

కనిగిరి రూరల్: రంజాన్ నెల సందర్భంగా ఉపవాస దీక్షాధారులకు ఆర్‌అండ్‌బీ జేఈ ఎస్‌కే రఫీ 8వ వార్డులోని అలీ మసీద్‌లో ఇఫ్తార్ విందు బుధవారం రాత్రి ఇచ్చారు. ఇఫ్తార్‌లో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కౌన్సిలర్లు ఎస్‌కే షఫీ జాస్మిన్, ఎస్‌కే ఖాశింసా, సయ్యద్ రిజ్వానా ఖాలక్, ఆస్పత్రి సూపరిండెంట్ సయ్యద్ అబ్దుల్ కలాం పాల్గొన్నారు. తొలుత ప్రత్యేక ప్రార్థన (దువా) చేశారు.

గిరిజన పాఠశాలకు నిధుల మంజూరు

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గిరిజన పాఠశాలకు నాడు-నేడు పథకం ఫేస్-3 కింద నిధులు మంజూరైనట్లు ఎంఈఓ బి.నాగేంద్రవదన్ తెలిపారు. ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు గిరిజన పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చిన వరికూటికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ మాధవరావు

పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా శాఖల వారీగా అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. అందులో భాగంగానే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందజేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు తమ గ్రామాల్లోని విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సమావేశంలో ప్రస్తావించారు. సమావేశంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.


సీఎంకు బొకే అందజేస్తున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి


సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బొకే అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

ఈబీసీ నేస్తం నగదు విడుదల కార్యక్రమానికి బుధవారం మార్కాపురానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పలువురు నేతలు స్వాగతం పలికారు.

పేదల అభ్యున్నతికి కృషి


మల్లవరప్పాడులో గడప గడపకు మన ప్రభుత్వంలో వరికూటి అశోక్‌బాబు

● వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: పేదల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. మండలంలోని మల్లవరప్పాడు సచివాలయం పరిధిలో వరికూటి, సతీమణి లక్ష్మితో, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎవరికైనా అర్హత ఉండి అందకుంటే అధికారుల సమక్షంలో అక్కడికక్కడే పరిష్కరించారు. అర్హులందరికీ ఠంచన్‌గా ఒకటో తేదీనే ఇంటికే పెన్షన్ వస్తుందన్నారు. సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమవుతుందని తెలిపారు. ఇన్ని సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ప్రభుత్వంపై టీడీపీ నేతలు ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలంతా మరోసారి జగనన్ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడుమండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సీనియర్ నాయకులు బీనిడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టావెంకట్రావు, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు టంగుటూరి రామకష్ణ, కొమ్ము సురేంద్ర, మొలకలపల్లి సీతారామయ్య, పాటిబండ్ల కమలాకర్, చల్లా కోటేశ్వరరావు, ఇలవలపాటి వెంకటేశ్వర్లు, వడ్డెవోలు పద్మావతి, చేతల భాస్కరరావు, వడ్డెవోలు వెంకటేశ్వర్లు, చేతల వెంకట్రావు పాల్గొన్నారు.

శ్మశానవాటిక అభివృద్ధికి విరాళం


నగదు అందచేస్తున్న డాక్టర్ మల్లికార్జునరావు

కనిగిరి రూరల్: పట్టణంలోని హిందు శ్మశానవాటిక (కనిగిరి స్వర్గధామం) అభివృద్ధికి సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లికార్జునరావు రూ.1.25 లక్షల విరాళం అందజేసినట్లు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు, దోసపాటి మహేశ్వరరెడ్డి, ముచ్చర్లధర్మరావు, నార్లపాటి మల్లికార్జున పాల్గొన్నారు.

15న మండల సమావేశం

పామూరు: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 15వ తేదీ శనివారం ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కోఆప్షన్ సభ్యుడు, ఎంపీటీసీలు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.